## శ్రీనల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి

**కౌడిపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:**

జిల్లాలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్‌గా గ్రామానికి చెందిన తాళ్ల శ్రీనివాస్ రెడ్డి ఎంపికైనట్లు ఉమ్మడి జల్లా దేవదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమీషన్ అనిల్‌కుమార్ ఆది వారం నాడు ఒక ప్రకనటలో తెలిపినట్లు ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు. తునికి గ్రామానికి చెందిన తాళ్ల శ్రీనివాస్ రెడ్డిని ఈ నెల చివరి వారంలో జరిగే జాతర ఉత్సవ కమిటీ చైర్మెన్‌గా ఎంపిక చేశారు. కాగా కమిటీ సభ్యులుగా తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, వడ్ల ప్రభాకర్ చారీ, తాళ్ల నారాయణ రెడ్డి, అంబూరి సునీత, రమావత్ మహేందర్, తలారి భిక్షపతి, చల్ల పర్వతాలు యాదవ్, కలాలి లక్ష్మినారాయణ గౌడు, హన్మోల్ల రాములు, మడుపటి శివప్ప ఆలయ ప్రధాన పుజారిగా, ఎంపికైనట్లు ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ యేడు తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ఉత్సవాలను అత్యాంత్య అంగరంగవైభవంగా జరిపించుటకు ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు పలువురు వాలంటీర్లగా పని చేసి విజయవంతం చేయాలని ఈఓ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమ ంలో ఈయన తోపాటు ఆలయ జూనియర అసిస్టెంట్ వెంకట్ రెడ్డి తదితరలు కలరు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## భారీగా తరలివచ్చిన భక్తులు

**కొమురవెల్లి, మార్చి 17, ప్రభాతవార్త :**

కొమురవెల్లి మల్లికార్జునస్వామి వారి క్షేత్రం 9వ ఆదివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగిరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు భారీగాతరలిరావడంతో ఈవో బాలాజీ, కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి తగు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నగరంలోని బోయినపల్లికి చెందిన భీమసేనాయిన ఉమారాజ్ యాదవ్ 842 గ్రాముల బంగారు రుద్రాక్షమాలను శ్రీ మల్లికార్జున స్వామి వారికి సమర్పించారు.



## నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

### పరీక్షల నిర్వహణకు పకడ్బంధీగా ఏర్పాట్లు

### పరీక్షలు రాయనున్నా 13,987 మంది విద్యార్థులు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్ర వ్యాప్తంగా నేటి(సోమవారం) నుంచి జరిగే పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా జిల్లాలో పరీ క్షాల నిర్వహణకు పకడ్బంధీగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే టెన్త్ పబ్లిక్ పరీక్షలు 30న ముగిస్తాయి. అలాగే ఏప్రిల్ 1,2న ఒకేషనల్ పరీక్షలు నిర్వహించ నున్నారు. టెన్త్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 80 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్ష నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 371 పాఠశాలల నుంచి 13987 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. బాలురు 7036, బాలికలు 6951 మంది పరీక్షలు రాయనున్నారు. ఒక సారి ఫెయిల్ అయినా ఆరుగారు విద్యార్థులు సైతం పరీక్షలు రాయనున్నారు. ఏప్రిల్ 1,2న జరిగే ఒకేషనల్ పరీక్షలకుగానూ 18 సెంటర్లను ఏర్పాటుచేశారు. బాలురు 790, బాలికలు 871 మొత్తం 1661 పరీక్షలు రాయనున్నారు. ఒక్క నిమిషం నిబంధన ఉండడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు 9 గంటల వరకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్ష కేంద్రాలకు సెల్‌ఫోన్ అనుమతి లేదు. 80 పరీక్ష కేంద్రా ల్లో 58 ప్రభుత్వ, 22 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. పరీక్షల కోసం ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ఇబ్బంది పడకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయడానికి తగు ఏర్పాట్లు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అధికారులు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు.

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు : సీపీ అనురాధ

జిల్లాలోని 80 పరీక్ష కేంద్రాల వద్ద ఈనెల 18 నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సీపీ డా॥అనురాధ తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని అదేశించినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష సమయంలో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంటముందుగానే చేరుకోవాలని ఎలాంటి అందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయలన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** నేటీ నుంచి పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆదివారం అల్ ది బెస్ట్ చెప్పారు. జిల్లాలో పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్‌కు పదో తరగతి పునాది అన్నారు. ఇష్టపడి అత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. ఏకాగ్రతతో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా కల్వ సుజాతగుప్తా

### -హర్షం వ్యక్తం చేసిన వైశ్య ప్రముఖులు

**పాపన్నపేట, మార్చి 17, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా కల్వ సుజాత గుప్తను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. చైర్మన్‌గా నియామకమైన కల్వ సుజాతను ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గజవాడ రాజేశ్వర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి బెజుగం విట్టలేశ్వర్‌గుప్తా, ఏడుపాయల ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పార్శీ నర్సింలుగుప్తా, పాపన్నపేట, కొత్తపల్లి, చీకోడ్ సొసైటీ చైర్మన్‌లు గునిశెట్టి మల్లేశం గుప్తా, త్యార్ల రమేష్‌గుప్తా, దత్తురాజుగుప్తా, నాయకులు సింగారపు రమేష్‌గుప్తా, సింగారపు శంకరయ్యగుప్తా, మునిగాల రాజేందర్ గుప్తా, కోవూరి రామకృష్ణ గుప్తా, మదరే వీరేశం గుప్తా, మరుమల్ల అశోక్ గుప్తా, మన్నెం రాజ్ కుమార్ గుప్తా, కుకుట్ల సత్యనారాయణ గుప్తాలు హర్షం వ్యక్తం చేస్తూ సుజాతకు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ చెక్‌పోస్టును ప్రారంభించిన డిఎస్‌పి

**నాగల్‌గిద్ద, మార్చి 17, ప్రభాతవార్త:** మండలంలోని కరగ్‌గుత్తి, మోర్గి,కరస్‌గుత్తి గ్రామాల సరిహద్దులో(రాష్ట్ర సరిహద్దు) ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టులను ఆదివారం డిఎస్‌పి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అటుగా వచ్చిన వాహనాలను డిఎస్‌పి పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ సిద్దిరాములు, ఎఎస్ఐ అంజిరెడ్డి, సిబ్బంది శ్రీనివాస్ ఉన్నారు.

## మండల కేంద్రంలో కవాతు



కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**నిజాంపేట, మార్చి 17, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సిఐ వెంకటేష్, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కవాతు నిర్వహించామని స్వేచ్ఛపూరిత వాతావరణంలో ఓటు హక్కును ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

## కొల్చారం బీసీ హాస్టల్‌ను సందర్శించిన బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి నాగరాజుగౌడ్



విద్యార్థులతో మాట్లాడుతున్న నాగరాజుగౌడ్

**కొల్చారం, మార్చి 17 ప్రభాతవార్త:** 10వ తరగతి విద్యార్థులు ఒత్తిళ్లకు, ఆందోళనకు గురి కాకుండా వార్షిక పరీక్షలు రాయాలని జిల్లా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి నాగరాజుగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొల్చారంలోని బీసీ బాలుర హాస్టల్‌ను నాగరాజుగౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పరీక్షలకు ముగిసే వరకు నిరంతరాయంగా చదువుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లు, ఆందోళన గురికాకుండా పరీక్షలు రాయాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్ భానుసింగ్, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.



న్యాల్‌కల్‌లో టీ కొట్టులో షెడ్డుపై రేకులు ఎగిరిపోయిన దృశ్యం



ముంగి శివారులో రోడ్డుపై నేలకొరిగిన చెట్లు

# భారీ వర్షం.. కూలిన చెట్లు, ఎగిరిన రేకులు

### నేల కొరిగిన పంటలు.. ఆందోళనలో అన్నదాతలు

**న్యాల్‌కల్, మార్చి 17, ప్రభాతవార్త:**

ఆదివారం మధ్యాహ్నం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కురిసిన భారీ వర్షానికి అన్నదాతలు ఆగమైపోయారు. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కురిసన భారీ వర్షానికి షెడ్లపై ఉన్న రేకులు పతంగుల్లా ఎగిరిపోగా రోడ్డుకు ఇరువైల ఉన్న చెట్లు, రైతులు సాగు చేస్తున్న పంటలు నేలకొరిగాయి. మధ్యాహ్నం వరకు వేడిగా ఉన్న మండలంలోని ఆయా గ్రామాలు సాయంత్రం మేఘాలు కమ్ముకోవడంతో వాతారవణం చల్లబడిందని ఆనందిస్తున్న తరుణంలో పెద్ద శబ్దంతో ఉరుములు ఉరమడం, ఈదురు గాలులు వీయడంతో ప్రజలు ఇండ్లలోకి చేరుకున్నారు. సాయంత్రం సమయాల్లో ప్రజలు ఇండ్ల బయటకు చేరుకుని కురిసిన వర్షాలకు కల్గిన నష్టాలతో కుదేలయ్యారు.

**ఝరాసంగంలో...**

**ఝరాసంగం, మార్చి 17, ప్రభాతవార్త:**

ఆదివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి అన్నదాతలు ఆగమైపోయారు. మధ్యాహ్నం భారీగా కురిసిన వర్షానికి రైతులు సాగు చేస్తున్న జొన్న, మొక్కజొన్నల పంటలు నేలకొరిగాయి. అధికారులు పంట పొలాల్లో సర్వే చేసి పంట నష్టపరిహారం ఇప్పించాలని రైతులు వినతి చేస్తున్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంపిపి ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ నేతలు

## మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌కు సన్మానం

**న్యాల్‌కల్, మార్చి 17, ప్రభాతవార్త:** లింగాయత్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయడం, అందుకు మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ చొరవ తీసుకోవడంతో వీరశైవ లింగాయత్‌లు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం న్యాల్‌కల్‌లోని శ్రీమహాత్మా బసవేశ్వర ఆలయంలో సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సురేశ్‌కుమార్ శెట్కార్‌ను వీరశైవులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

### కాంగ్రెస్‌లో చేరిన ఎంపిపి ఉపాధ్యక్షుడు...

ఎంపిపి ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు గౌసోద్దిన్ అనుచరులతో ఆదివారం కారు దిగి చేతిని అందుకున్నారు. మండలంలోని అత్నూర్ గ్రామానికి చెందిన గౌసోద్దిన్ తన సోదరుడు రఫీయోద్దిన్, గ్రామ బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ గూటిఇ చేరుకోగా మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, టిపిసిసి ఉపాధ్యక్షులు సురేశ్‌కుమార్ శెట్కార్‌లు కాంగ్రెస్ ఖండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, శాంత్‌కుమార్ పాటిల్, ఎంజి రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎంఇవో

**నర్సాపూర్, మార్చి 17, ప్రభాతవార్త:** నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు నర్సాపూర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి బుచ్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ మండల వ్యాప్తంగా 6 పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ మేరకు నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ప్రభుత్వ పాఠశాల, బాలికల పాఠశాల, బాలుర పాఠశాల,విజేత హైస్కూల్, డాన్‌బాస్కో హైస్కూల్ విష్ణు ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 2024 సంవత్సరంలో నర్సాపూర్ మండలంలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు బాలురు 495, బాలికలు 481 కాగా మొత్తం 976 పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. విద్యార్థులు పరీక్షా సమయం కంటే గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లకూడదని, ఉన్నాతాధికారుల అనుమతి లేనిదే పరీక్షా హాల్‌లోకి ఎవరిని అనుమతించరని ఎంఈవో బుచ్యానాయక్ తెలిపారు.అంతేగాక ఈసారి రాష్ట్ర ప్రభుత్వం 5 నిమిషాల ఆలస్యమైన విద్యార్థులకు అనుమతినిస్తారని ఆయన తెలిపారు. ఈ మేరకు పరీక్షా సమయం ఉదయం 9.గంటల 30 నిమిషాల నుండి మద్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని బుచ్యానాయక్ సూచించారు.

## నర్సాపూర్‌లోని చిల్డ్రన్ పార్క్‌లో కరాటే ఎగ్జామ్స్

**నర్సాపూర్, మార్చి 17, ప్రభాతవార్త:** పట్టణంలోని చిల్డ్రన్ పార్క్‌లో ఆదివారం రెంజుకి కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే ఎగ్జామ్స్ నిర్వహించారు. కరాటే ఎగ్జామ్‌లో నర్సాపూర్, మెదక్, హైదరాబాద్ పట్టణాలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులకు పాల్గొన్నారు. ఈ కరాటే ఎగ్జామ్స్‌లో ఆయా కేటగిరిలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయా కేటగిరిల కరాటే బెల్టులను, ప్రశంసా పత్రాలను ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ మాస్టర్ నాగేశ్, మాస్టర్ గుర్రాల అశోక్, నవీన్, దివాకర్, ప్రసన్నా, భూపాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు రూ. 2 కోట్లు మంజూరు

**నర్సాపూర్, మార్చి 17, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు రెండు కోట్ల నిధులు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్‌గౌడ్ తెలిపారు. రెండు కోట్ల నిధులతో పలు వార్డుల్లో సిసి రోడ్లు, అంతర్గత మురికి కాలువల నిర్మాణాలతోపాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. తెలిపారు. 1, 3, 4, 7, 13, 14, 15 వార్డుల్లో సిసి రోడ్లు, అంతర్గత మురికి కాలువ ల నిర్మాణాలను ప్రారంబించడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేగాక 4, 5, 14 వార్డుల్లో మంచి నీటి సమస్య పరిష్కరించడం కోసం నూతనంగా బోర్‌లు వేయించడం జరిగిందని మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు నర్సాపూర్ మున్సిపాలిటీ పరిదిలో అభివృద్ధి పనులు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకలి యాదగిరి, సరితా ఆంజనేయులుగౌడ్, నాయకులు పంబళ్ళ బిక్షపతి, చౌటి జగదీశ్వర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న అశోక్‌గౌడ్ తదితరులు



పెద్దమ్మ గుడి నూతన పాలకవర్గ సభ్యులు

## పెద్దమ్మగుడి నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా రమేష్

**వర్గల్, మార్చి 17 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలో పెద్దమ్మ గుడి నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కిచ్చుగారి రమేష్, ప్రధాన కార్యదర్శిగా కిచ్చుగారి పాండు, ఉపాధ్యక్షునిగా నవీన్, నీరుడి భాస్కర్, లింగ బిక్షపతి, రఘుపతి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కిచ్చుగారి రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆలయ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని చెప్పారు.

## ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

### ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు యాదగిరి

**నర్సాపూర్, మార్చి 17, ప్రభాతవార్త:** ఎస్సీ 57 ఉపకులాల కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు శాఖమూరి యాదగిరి హోళియో దాసరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో మాల ఉప కులాలకు ఒక కార్పొరేషన్, మాదిగ ఉపకులాలకు మరొక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించగా అందులో స్పష్టత లేదన్నారు. గత ఉమ్మడి 59 ఉప కులాలకు ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో మాల మాదిగ కులాలే లబ్ధి పొంది ఇతర 57 ఎస్సీ ఉప కులాలవారు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ మేరకు ప్రస్తుతం ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.అనేక పోరాటాలు చేసి కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఈ విషయాన్ని పెట్టించగా ఇప్పుడు మాల మాదిగల కింద అదే కార్పోరేషన్ ను ఏర్పాటు చేయగా మిగతా 57 ఉప కులాలు పరిస్థితి దీనంగా తయారైందన్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై త్వరలోనే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు ఎస్సీ 57 ఉపకులాల కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని శాఖమూరి యాదగిరి హోళియో దాసరి కోరారు.

## కరువు భత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలి


### విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్‌రెడ్డి

**నర్సాపూర్, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన నాలుగు విడతల కరువు భత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండం మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ ఈనెల 10న మంత్రుల సమక్షంలో ముఖ్యమంత్రి ఉద్యోగుల, ఉపాధ్యాయులు, కార్మిక పెన్షనర్ల సంఘాలతో నిర్వహించిన అఖిల పక్షం సమావేశంలో ఉద్యోగ సంఘాలు ఇచ్చిన ప్రతిపాదనలు స్వీకరించి వారి విజ్ఞప్తులను సావదానంగా విన్న ముఖ్యమంత్రి ఆ సమావేశంలో ఇచ్చిన హామీని మంత్రి వర్గ సమావేశంలో చర్చించక పోవడం శోచనీయమని అన్నారు.ఇప్పటికైన ఎన్నికల కమీషన్ అనుమతి తీసుకొని వెంటనే నాలుగు విడతల కరువు భత్యం విడుదల చేయాలని, ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య ట్రస్ట్ ను ఏర్పాటు చేయాలని, అలాగే అన్నిరకాల వ్యాధులకు ఉచిత వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల, పెన్షనర్ల నిత్యజీవిత మనుగడకు విఘాతం కలుగుకుండా చూడాలని, అన్నిరకాల బకాయిలను వెంటనే విడుదల చేసినట్లైతే ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందుల నుండి తాత్కాళిక వెసలు బాటు పొందుతారని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండం మోహన్‌రెడి అన్నారు.

## ఐఐటిహెచ్‌లో ముగిసిన ఎలాన్ ఉత్సవాలు

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 17,ప్రభాతవార్త:**

సంగారెడ్డి సమీపంలోని ఐఐటిహెచ్‌లో రెండు రోజుల పాటు సాగిన ఎలాన్ కార్యక్రమం ఆదివారం ముగిసింది.ఈసందర్భంగా విధ్యార్థిని, విద్యార్థులు రెండు రోజుల పాటు ఆట పాటలు, నృత్య ప్రదర్శనలతో సందడి చేశారు. రంగ వల్లులు, క్విజ్ పోటీలు,బ్రేక్ ఫ్రీగ్రూప్ డ్యాన్స్,ఎలక్ట్రిఫైయింగ్ డిజె ప్రదర్శనతో, డిజె పాటలతో క్యాంపస్ పండుగ వాతవరణం నెలకొంది.



ఉత్సవాలలో పాల్గొన్న విద్యార్థులు



నృత్య కళాకారులను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేస్తున్న దృశ్యం

## అకట్టుకున్న శ్రీభవాని క్లాసికల్ కళా ప్రదర్శనలు

**సిద్దిపేట అర్బన్, మార్చి 17, ప్రభాతవార్త :** షిరిడి సాయిబాబా శతాబ్ది మండపంలో జరిగిన కళ వైభవంలో సిద్దిపేటకు చెందిన శ్రీభవాని క్లాసికల్ డాన్స్ అకాడమీ డాక్టర్ జి.భవాని విజయ్ శిష్య బృందం 24 మంది విద్యార్థులతో షిరిడి సాయిబాబా మండపంలో కళ ప్రదర్శన చేశారు. పుష్పాంజలి, ఘననాయక, దశావతారాలు, ముద్దుగారే, యశోద, శివశృతి, లింగాష్టకం గంగాధర, సాయిబాబా గీతాలపై పేరిని నృత్యం, కూచిపూడి అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో డాక్టర్ జి.భవాని విజయ్, శిష్య బృందం పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సునీల్‌జాదే, కాశి అన్నదాన అర్యవైశ్య సత్రం సభ్యులు చల్ల ప్రకాష్, భూమా నాగేశ్వరరావు, జిల్లా ప్రకాష్, అల్లాడి ఈశ్వర్, సైకిల్ స్వామీజీ, పావని,నవనాథ్, సిద్దిపేట షిరిడి సాయిబాబా దేవస్థానం చైర్మన్ కొండ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నృత్య కళాకారులను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు.

## తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయ్‌గణేష్

**తొగుట, మార్చి 17, ప్రభాతవార్త:** హైదారాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా రజక ముఖ్య నాయకులు పాలొగని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటి ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయ్‌గణేష్‌ను నియమించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందులకు రాష్ట్ర రజక సంఘాల చైర్మన్ బసవరాజ్ శంకర్, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రజకుల హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## సిటిజన్స్ క్లబ్ అధ్యక్షుడిగా యాదగిరి ప్రమాణ స్వీకారం



నాయిని యాదగిరికి నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**గజ్వేల్, మార్చి 17 (ప్రభాతవార్త):** గజ్వేల్ సిటిజన్స్ క్లబ్ నూతన పాలకవర్గం ఆదివారం సిటిజన్స్ క్లబ్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. సిటిజన్స్ క్లబ్ నూతనఅధ్యక్షునిగా ఎన్నికైన నాయిని యాదగిరిని, కార్యవర్గ సభ్యులను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిటిజన్స్ క్లబ్ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలువాలని, సీనియర్ సిటిజన్స్‌తో గత మూడు దశాబ్దాలకు పైగా గజ్వేల్‌లో ఒక సమూహంగా ఏర్పాటైన అన్ని వర్గాల వారు ఒకే వ్యవస్థగా సిటిజన్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యక్షుడు నల్ల సీతారాంమూర్తి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శి దుంబాల భూపాల్‌రెడ్డి, కోశాధికారి సుధాగాని మల్లయ్యగౌడ్, క్రీడల కార్యదర్శి గంగాల నరేష్, ప్రధాన ఎన్నికల అధికారి అమర నాగేందర్, అర్సం శ్రీనివాస్, పోగుల రమేష్, సిటిజన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

### -దేశబోయిని నర్సింలు

**గజ్వేల్ టౌన్, మార్చి 17 (ప్రభాతవార్త):**

పదవ తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సోమవారం నుండి ప్రారంభం కానున్న పరీక్షల్లో విద్యార్థినీ, విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది అని, పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**నిజాంపేట, మార్చి 17, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన ఘటన నిజాంపేటలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. నిజాంపేటకు చెందిన బక్కోళ్ల మల్లయ్య ఉదయం ఐదు గంటలకు గ్రామ శివారులోగల వ్యవసాయ పొలానికి నీరు పెట్టడానికి వెళ్లాడు. కాగా పొలానికి చుట్టూ వేసిన సోలార్ ఫెన్సింగ్ తీగపై లెవెన్ కెవి తీగ పడిపోవడంతో మల్లయ్య ఫెన్సింగ్‌కు తగిలి షార్ట్‌సర్క్యూట్ అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తెలంగాణ గొర్ల కాపరుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి యాదవ్, జిల్లా అధ్యక్షులు దేవరాజ్ యాదవ్ మృతుని అంత్యక్రియలకు హాజరై కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మాజీ సర్పంచ్‌పై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు

**హత్నూర మార్చి 17, ప్రభాతవార్త:** మాజీ సర్పంచ్‌పై దాడిచేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు. హత్నూర మండలం నవాబుపేట గ్రామ మాజీ సర్పంచ్ చిల్పిశెట్టి కిష్టయ్య,అతని కుటుంభ సభ్యులపై,నవాబుపేట గ్రామానికి చెందిన మస్కురి నాగేష,మస్కురి వెంకటేష్.మస్కురి శ్రీకాంత్‌లపై కెసునమోదు చేసినట్లు ఎస్.ఐ.తెలిపారు. ఈనెల 13న,నవాబుపేట గ్రామంలో జరిగిన పెళ్ళీకి,మాజీ సర్పంచ్ కుటుంభ సభ్యురాలు హజరుకాగా,దీనిని దృష్టిలో పెట్టుకున్న మస్కురి నాగేష,మస్కురి వెంకటేష్,మస్కురి శ్రీకాంత్‌లు శుక్రవారం రాత్రి ఆకారణంగా మాజీ సర్పంచ్ ఇంటికి వెళ్ళీ అతని కుటుంభ సభ్యులను కొట్టారని,అడ్డు పలికిన మాజీ సర్పంచ్ కిష్టయ్యను కూడ కొట్టారని ఎస్.ఐ.సుభాష్ తెలిపారు.బాదితుల పిర్యాదు మేరకు కెసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. సుభాష్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

**కాంగ్రెస్ నేతలు బండి రమేష్, జగదీశ్వర్‌గౌడ్**



సమావేశంలో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 17, ప్రభాతవార్త: కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన పేద, మధ్యతరగతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆదివారం మియాపూర్ డివిజన్ ఆల్విన్‌కాలనీ చౌరస్తా నందు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు మనెపల్లి సాంభశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్‌గౌడ్, నియోజకవర్గ నాయకులు, ప్రజలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారు తెలుగు ప్రజల ఆరాధ్యదైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లేబర్ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వీరేందర్ గౌడ్, నాయకులు ఇలియాస్, షరీఫ్, నాగేశ్వరరావు, కె.ప్రసాద్, కె.వెంకటేష్, సత్యనారాయణ, డివి ప్రసాద్, రాజేస్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి చేరికలు



కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన కార్యకర్తలు

కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్, మార్చి 17, ప్రభాతవార్త : ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్1కి చెందిన బిఆర్‌ఎస్ కార్యకర్తలు 200మంది కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ కొలన్ శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న సేవకు, పేద ప్రజలకు ఆయన చేస్తున్న సేవాగుణాన్ని చూసి, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తాము కూడా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ కృష్ణారెడ్డి, లింగాల గంగాధర్, కొలన్ బాలరెడ్డి, కొలన్ వీరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రామచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళామణులకు శృతిలయ-సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారాలు

రవీంద్రభారతి, మార్చి 17 ప్రభాతవార్త : సీల్‌వెల్ కార్పొరేషన్, ఆర్ఆర్ ఫౌండేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళామణులకు శృతిలయ-సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు బండారు సుబ్బారావు, పబ్బతి రవికుమార్, యలమంచిలి జగదీష్‌లు ఆదివారం ఉదయం మీడియాకు తెలిపారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ నెల 20 బుధవారం మధ్యాహ్నం 2నుండి రాత్రి 10గంటల వరకు శోభన్‌బాబు దివ్యస్మృతిలో సీల్‌వెల్ సుస్వరాలు శీర్షికన శోభన్‌బాబు చిత్రగీతాలతో ఎవరీ చక్కనివాడు పేరున నవరసగాయని ఆమని నేతృత్వంలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, విశిష్ట అతిథులు కోలేటి దామోదర్, డా. మహ్మద్‌రఫీ, కుసుమ భోగరాజు, రామకృష్ణ తదితరులతో కలిసి పద్మశ్రీ డి.ఉమామహేశ్వరి, సి.విజయలక్ష్మిశర్మ, డా. వనజ ఉదయ్, డా. జయప్రద రామమూర్తి, సమ్మెట విజయ, పి.అపర్ణ, డా. కె.స్వరూప, డా. నిరుపమ సునేత్రిలకు శృతిలయ-సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారాలతోపాటు కె.వి.రావు, జి.ఎస్.కుమారస్వామి, డా. డి.సునీల్‌లకు శోభన్ స్ఫూర్తి సేవా పురస్కారాలు ప్రదానం చేస్తారని వారు మీడియాకు వివరించారు.

## ప్రభుత్వం అద్దెలు చెల్లించలేదని 110 పాఠశాలలు తాళాలు వేశాం

**అద్దెలు 4 కోట్లు చెల్లించేంత వరకు తాళాలు తీసేది లేదు**

సైఫాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్ళ నుంచి అద్దెలు చెల్లించనందున ప్రభుత్వ ప్రాథమిక, హైస్కూల్స్‌కు తాళాలు వేశామని, డబ్బులు చెల్లించేంత వరకు తాళాలు తీసేది లేదని రెంటెడ్ బిల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అతీఫ్, నాయకులు మహమ్మద్ వహిద్ ఉద్దన్, జహింగీర్ ఆలీ, మెహమ్మద్ మొయినుద్దీన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం జంటనగరాలలోని 110 స్కూల్స్‌కు అద్దెలు నాలుగు కోట్ల రూపాయలు చెల్లించకుండా యాజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. తాము అప్పులు చేసి విద్యుత్ బిల్లులను చెల్లిస్తున్నామని అయినప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అద్దెల విషయంలో ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమ ంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర విద్యా శాఖాధికారలకు వినతి పత్రాన్ని సమర్పించామన్నారు.

## డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



స్థానికులతో మాట్లాడుతున్న భరత్ సింహారెడ్డి

భరత్ సింహారెడ్డి

పేట్‌బషీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త: స్థానిక ప్రజలకు ఇబ్బందిలేకుండా డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్‌సింహారెడ్డి అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గాయత్రి నగర్‌లో నూతనంగా శాంక్షన్ అయిన భూగర్భ డ్రైనేజీ పనులతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు భరత్‌సింహా రెడ్డికి తెలియజేయడంతో స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతరం ఇరిగేషన్, వాటర్‌వర్క్స్ అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు టి.మహేందర్ సింగ్, సంజీవ్‌రెడ్డి, బ్రిజేష్, వి.శ్రీరాములు, మహేష్, ఎన్.వెంకట్, సురేష్, చంద్రశేఖర్, జి.శ్రీనివాస్, సాయిచరణ్, సతీష్, భూపాల్, మలరాం, రజనీకాంత్, మనోజ్, విజయ, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ మండలం పరిధిలో ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కానున్న 7920 మంది విద్యార్థులు : ఎంఇఓ ఆర్.రాంరెడ్డి

చార్మినార్, మార్చి 17 ప్రభాతవార్త : మార్చి నెల 18 నుంచి ఏప్రిల్ నెల 2వ తేదీ వరకు జరగనున్న పదివ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని రాజేంద్రనగర్ మండలం విద్యాశాఖాధికారి ఆర్.రాంరెడ్డి తెలిపారు.రాజేంద్రనగర్ పరిధిలోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా రాజేంద్రనగన్ మండల విద్యా శాఖాధికారి ఆర్.రాంరెడ్డి మాట్లాడుతూ పదివ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని వసతులు కల్పించామని తెలిపారు.ప్రతీ రోజు ఉదయం 9.30 గంటలు నుంచి 12.30 గంటలు వరకు పదివ తరగతి పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన కోరారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో పరిధిలో ఆరు పరీక్షా కేంద్రాలలో 1520 మంది విద్యార్థులు,రాజేంద్రనగర్‌లో 13 పరీక్షా కేంద్రాలలో 3600 మంది విద్యార్థులు,గండిపేట మండలం పరిధిలో పది పరీక్షా కేంద్రాలలో 2800 మంది విద్యార్థులు పదివ తరగతి పరీక్షలు రాయనున్నారని ఆయన వెల్లడించారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా నాచారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



నాచారం, మార్చి 17 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ఆదివారం నాచారంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు నాచారం అంబేద్కర్ విగ్రం వద్ద మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొరపాక అంజి మాదిగ, పల్లెర్ల నరేష్ మాదిగ, ఎల్లా సంతోష్ కుమార్ మాదిగ, పెద కంటే నరేష్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ కేవలం కవితను రాజకీయ లబ్ధికోసమే అరెస్టు చేశారని ఆరోపించారు. ఆమెను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అరెస్టులు, జైలు జీవితాలు తమకు కొత్తేమి కాదన్నారు.

## నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

**జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 17, ప్రభాతవార్త : నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని శిల్ప వెన్యూ దగ్గర నిరుద ్యగ యువకులైన ప్రశాంత్ నాయుడు, మహేంద్ర ప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన రీలిష్ అండ్ చెరీష్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ కో ఆర్డినేటర్ కొల్ల శంకర్, మాదాసు అశోక్, వేణు గోపాల్, పులగం సుబ్బు, రాష్ట్ర బిజెపి కిషాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గాదె శ్రీనివాస్, కౌశిక్, పెద్దిరెడ్డి, భరత్‌వర్మ, సాయి వర్మ, నాగేంద్ర, కుమార్ చైతన్య, మాధవ నాయుడు, జయంత్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఏర్పాటుతోనే సికింద్రాబాద్ అభివృద్ధి



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న గుర్రం పవన్‌కుమార్ గౌడ్

సికింద్రాబాద్, మార్చి 17 ప్రభాతవార్తః ప్రత్యేక జిల్లా ఏర్పాటుతోనే సికింద్రాబాద్ అభివృద్ధి సాధ్యమని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, 40 జీహెచ్ఎంసీ డివిజన్‌లతో కలిసి సికింద్రాబాద్ చేయాలని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రాలను సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో బాల్‌రాజ్ యాదవ్, శైలేందర్, కృష్ణ, సాగర్, అశోక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయి గ్రంథ పురస్కారాలు

నాంపల్లి, మార్చి 17 ప్రభాతవార్త : తిలక్‌నగర్ హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు 2024వ సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రంథ పురస్కారాలకు సూచనలు, గ్రంథాలను ఆహ్వానిస్తున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య ఆదివారం ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. ఇందుకుగాను 2022, 2023 సంవత్సరాల్లో తొలిసారి ముద్రణ పొందిన పుస్తకాల ను పంపాలని, పద్యం/గేయకవిత్వం; వచన కవిత్వం; కథ, నవల; సాహిత్య విమర్శ; ఇతరత్రాలు; యువ పురస్కారం అనే ఏడు విభాగాల్లో అందజేయనున్నట్లు వివరించారు. పోటీకి గ్రంథాలు పంపేవారు జన్మతః తెలంగాణ వారై ఉండాలని, ఇతర ప్రాంతాలవారు అర్హులు కారని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. కవిత్వం 60 పుటలకు, మిగతా ప్రక్రియల్లో పుస్త కాలు వందపుటలకు తక్కువ ఉండరాదు. రచయితలు తమ పుస్తకాలను మూడుప్రతుల చొప్పున నేరుగా పంప వచ్చు.

## చొల్లేటి రమేశ్‌ను అభినందించిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ




కంటోన్మెంట్,మార్చి 17ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు వాసవి కాలనీ ప్రాంతానికి చెందిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ అసెంబ్లీ అధ్యక్షుడు చొల్లేటి రమేశ్‌ను తెలంగాణ వినియోగదారుల హక్కుల తెలంగాణ ర్ట్ అధ్యక్షులు శ్రీహరిబాబు అభినందించారు. ఈ నెల 15న న్యూ ఢిల్లీలో జరిగిన సదస్సులో అయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతరులకు సహాయం చేసినపుడే జీవితానికి సార్ధకత



మజీద్‌ఈఫాతిమా వద్ద ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి రమేష్

యూసుఫ్‌గూడ, మార్చి 17, ప్రభాతవార్త : రంజాన్ మాసంలో ఉన్న దానిలో కొంత ఇతరులకు సహాయం చేసినపుడే జీవితంలో సార్ధకత లభిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి రమేష్ అన్నారు.మజీద్‌ఈ ఫాతిమా వద్ద మజీదు అధ్యక్షులు మహ్మద్ కలీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బండి రమేష్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో షేక్ మొహ్మద్ మక్బూల్ షరీఫ్, మహ్మద్ షరీఫ్, నాగిరెడ్డి, మందిర్ తదితరులు పాల్గొన్నారు.

## కవిగా, రచయితగా సుప్రసిద్ధులు చిలకమర్తి లక్ష్మీనరసింహాం



ప్రసంగిస్తున్న విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు, చిత్రంలో కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: కవిగా, రచయితగా, నాటకకర్తగా, పాత్రికేయుడిగా చిలకమర్తి లక్ష్మీనరసింహం ఎంతో పేరును సంపాదించారని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త, సంఘసంస్కరణవాది, విద్యావేత్త చిలకమర్తి లక్ష్మీనరసింహం సంస్మరణ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు మాట్లాడుతూ సంఘ సంస్కరణవాదిగా, విద్యావేత్త లక్ష్మీనరసింహం అని అన్నారు. 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభ కాలంలో తెలుగు సాహిత్యాభివృద్ధికి, తెలుగునాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన మహామహుల్లో చిలకమర్తి లక్ష్మీనరసింహం ఒకరని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, హాస్యావధాని శంకరనారాయణ, పాత్రికేయులు, సాహితీవేత్త తంగిరాల చక్రవర్తి, ప్రముఖ సంఘసేవకులు పబ్బా వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## నోటుకు ఓటు వేయకు ప్రజాస్వామ్యాన్ని కాటేయ్యకు

**చేవేళ్ళ ఎంపి అభ్యర్థి ప్రముఖ సివిల్ ఇంజనీర్ సూర్యప్రకాష్‌రెడ్డి**

సైఫాబాద్, మార్చి 17 ప్రభాతవార్త:నోటుకు ఓటు వేయకు ప్రజాస్వామ్యాన్ని కాటేయ్యకు అనే నినాదంతో తాను చేవేళ్ళ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటి చేస్తున్నానని ప్రముఖ సివిల్ ఇంజనీర్ ఈసరి సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్య, ఆరోగ్యం, బీమా, సత్వర న్యాయం, అవినీతి నిర్మూలన, రాజకీయ సంస్కరణలు, అధునాతనంగా గ్రామాల అభివృద్ధి అనే అంశాలపైన ప్రజలకు భరోసా ఇస్తూ ఎన్నికల బరిలోకి దిగుతున్నానని ఆయన చెప్పారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పుష్కలంగా వనరులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఏలాంటి వనరులు లేని దేశాలు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. తాను వృత్తి రిత్యా సివిల్ ఇంజనీర్‌నని, ప్రపంచ వ్యాప్తంగా ఆనేక దేశాలు తిరిగానని, దేశంలో జరుగుతున్న అభివృద్ధిని గమనించానని, భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటానికి చాలా లోతుగా పరిశీలించాలని, తనను గెలిపిస్తే దేశాన్ని, చేవేళ్ల నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ది చేసి తీర్చిదిద్దుతానని చెప్పారు.

## పల్లె చెరువులో వైభవంగా సామూహిక బోనాలు



బోనాల జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 17 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పల్లె చెరువులో ఆదివారం గంగపుత్ర సంఘం, మత్స్య శాఖ పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో వైభవంగా సామూహిక బోనాల జాతర ఉత్సవాలు జరిగాయి.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి బోనాల జాతర ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గంట శంకర్, ఉపాధ్యక్షులు జి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు పాండు యాదవ్,శంకర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు : బిఎన్ శెట్టి



హోమంలో పాల్గొన్న మార్గదర్శక్ హైస్కూల్ కరస్పాండెంట్ కవిత రాణి,ప్రిన్సిపాల్ బి.ఎన్.శెట్టి తదితరులు

చార్మినార్, మార్చి 17 ప్రభాతవార్త : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని చార్కమాన్‌లోని మార్గదర్శక్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బి.ఎన్.శెట్టి అన్నారు. మార్గదర్శక్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన హోమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరవుతున్న పాఠశాలకు చెందిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత రంగాలలో రాణించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కవిత రాణితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రశ్నించినప్పుడే మెరుగైన సమాజం



ఉమెన్ ఎంపవర్ మెంట్ అవార్డులు అందుకున్న మహిళలు

బేగంపేట మార్చి 17,ప్రభాతవార్త : సమాజంలో వివిధ రంగాల్లో విధులు నిర్వర్తిస్తూ తమ కంటూ ఒక ప్రత్యేక గుర్తింపుతో ముందుకు నడుస్తూ ఎంతోమంది నేటి తరం మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న తెలంగాణాకు చెందిన 50మంది మహిళలను సేవ్ ద గర్ల్ ఛైల్డ్ ,ముందడుగు ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం హరిత ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో ఎంపవర్డ్ ఉమెన్ అవార్డ్స్ 2024పేరుతో సత్కరించారు.మాజీ అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ,రెడ్ క్రాస్ ఛైర్మన్ అజయ్ మిశ్రా,చంచల్‌గూడా జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్ ,ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీపట్నాయక్,ముందడుగు ఫౌండేషన్ ఫౌండర్ రాజేంద్ర,సలహాదారులు కళింగకృష్ణ,అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాషిణి,ముందడుగు డైరక్టర్ జయరాం,మహిళలను అవార్డులతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కొమటి రమేష్ బాబు ,బత్తిన రాజేష్,వరికుప్పల గంగాధర్,కొక్కుల ప్రశాంత్,నూలి గుప్తా,హరి ప్రకాష్,హరి,లక్ష్మికళ,గీత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు లేని రంగం లేదన్నారు.అన్ని రంగాల్లో వారు తమ ప్రతిభను చూపుతున్నారని అన్నారు.గ్రామ స్థాయి నుంచి మహిళల ప్రతిభను గుర్తించి వారిని సత్కరించడం మంచి పరిణామమని అన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజలు

మెహిదీపట్నం, మార్చి 17, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉస్మాన్ బిన్ అల్ హజ్రీ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, అందులో బాగంగా ఆపార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉస్మాన్‌బిన్ అల్ హజ్రీ వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్వాన్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందన్నారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ నాయకులు ఆదర్శ్ మౌర్య, ప్రవీణ్‌చారిలు పాల్గొనగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జె.దుర్గేష్, ఆర్.హనుమంత్, ఆర్.సురేందర్, ఆర్.సుదర్శన్, జె.రమేష్, బి.విక్కి, యుగేందర్‌లు ఉన్నారు.

## ఆంజనేయస్వామి శిఖర ప్రతిష్ట, శ్రీమహాలక్ష్మీ విగ్రహ యంత్ర ప్రతిష్టా మహోత్సవం

పేట్ బషీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ మండల్, సుచి త్ర సర్కిల్, బజరంగ్ హిల్స్ శ్రీ భక్త కార్యసిద్ధి హనుమాన్ దేవస్థానంలో ఈ నెల 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఆంజనేయస్వామి శిఖర ప్రతిష్ట, శ్రీ మహాలక్ష్మీ విగ్రహ యంత్ర ప్రతిష్టా మహోత్సవం జీయర్ స్వాములు, మఠాధిపతులు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు యజ్ఞాచార్య అధ్యక్షులు గోవర్ధన ప్రవీణ్ కుమారాచార్య స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరన్నారు.

## ఉపాధి కోల్పోతున్న ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఆటోయూనియన్ ప్రతినిధులు**

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉచిత బస్సుప్రయాణం వల్ల చాలా మంది ఆటోడ్రైవర్లు ఉపాధి, ఆదాయం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిఆర్‌టియు ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ఈ విషయంలో ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని చర్చించి బడ్జెట్‌లో నిధులు కేటాయించే విషయాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ ప్రతినిధులు రూప్‌సింగ్ తదితరులున్నారు.

## వివాహిత ఆత్మహత్య


చార్మినార్,మార్చి 17 ప్రభాతవార్త : వివాహం జరిగిన నలభై ఐదు రోజులకు ఓ వివాహిత ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మహ్మద్ హాసీనా కథనం ప్రకారం.. పాతబస్తీ అంజాద్‌దౌలాబాగ్ బస్తీకి చెందిన సబాబేగం వివాహం నలభై ఐదు రోజుల క్రితం ముస్తాక్‌తో జరిగింది.కాగా సబా బేగం నిన్న రాత్రి ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని అత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సబా బేగం మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సబా బేగం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.సబా బేగం ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు.ఈ కేసును ఫలక్‌నుమా పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నిజాంపేట్, మార్చి 17, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలని చూసి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకి ఆకర్షితులలై బాచుపల్లి కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి, కొలన్ బాల్‌రెడ్డి, ఎన్ఎంసి 18వ డివిజన్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ రాజేందర్, ధనరాజ్, వెంకటరెడ్డి, జీత్తు, సందీప్, ఫీరోజ్‌లు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కో ఆపరేషన్ హ్యాండ్లూమ్ అండ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన వారికి కుత్బల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంటరీ ఎలక్షన్స్‌లో మల్కాజగిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశలో ప్రతి ఒక్కరు తమ శాయశక్తుల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాపర్టీ ట్యాక్స్ పాత బకాయిలు చెల్లించండి.. డిస్కౌంట్ పొందండి

**బేగంపేట డీసీ వి.సమ్మయ్య**



బేగంపేట మార్చి 17,ప్రభాతవార్త : బేగంపేట సర్కిల్ పరిధిలోని ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించని వారు ప్రాపర్టీ ట్యాక్స్ వన్‌టైం సెటిల్మెంట్ స్కీం ఉపయోగించుకోవాలని బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమీషనర్ వి.సమ్మయ్య తెలియజేసారు.ప్రాపర్టీ ట్యాక్స్ వన్‌టైం సెటిల్ మెంట్ స్కీం ఉందని,ఈ స్కీం ఈ నెల 31వరకు ఉంటుందని ఎవరైతే పాత బకాయిలు చెల్లించని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలియజేసారు.ఇందులో 17 అప్లికేషన్లు వచ్చాయని ఆయన తెలియజేసారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

